వీరి ప్రమాణ స్వీకారం రాష్ట్రపతి భవనములో జరిగింది. రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్ వీరిచే ప్రమాణాన్ని స్వీకరింపచేశారు. ప్రధాని నెహ్రూ ఢిల్లీలోగల కేంద్ర మంత్రి మండలి సభ్యులు స్టేట్ మంత్రులు డిప్యూటీ మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయినారు. ప్రమాణ స్వీకారానంతరం చ్యవన్‌తో రాష్ట్రపతి కరచాలనములేసి అభినందించారు.

ప్రమాణస్వీకారంతర్వాత చ్యవన్ రిజిస్టర్‌లో ఇంగ్లీషులో సంతకము చేశారు. కేంద్ర మంత్రిమండలిలో వీరువన్నెండవమంత్రి. న్యాయమంత్రి ఎ.కె. సేన్ తర్వాత మరియు ఇంధన కైలాలు గనులశాఖ మంత్రి మాలవీయకు ముందు వీరి స్థానము ఉంటుంది.

రక్షణఉత్పత్తిశాఖ మంత్రి కె.రఘురామయ్య రక్షణఉపమంత్రి, డి. ఆర్. చ్యవన్ ఈ కార్యక్రమానికి హాజరయినారు. పర్యటనలోఉన్నందున కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి హాజరుకాలేదు.

లోకసభలో ప్రవేశించగా నూతన రక్షణ మంత్రికి సభ్యులు హర్షధ్వానాలతో స్వాగతముచెప్పారు. ప్రశ్నోత్తరాల సమయము తర్వాత ప్రధాని నెహ్రూ రక్షణ మంత్రిని స్పీకర్‌కు, సభకు పరిచయం చేశారు. స్పీకర్ చ్యవన్‌తో కరచాలనంచేశారు. మాజీ రక్షణ మంత్రి కృష్ణమేనన్ చ్యవన్ వద్దకువెళ్లి అభినందించారు.

క్యూబాపై నౌకా నిర్బంధం ఎత్తివేత

వాషింగ్టన్, నవం 21

క్యూబాపై విధించిన నౌకా నిర్బంధాన్ని వెంటనే ఎత్తివేయ వలసిందిగా యు. యస్. రక్షణ శాఖ కార్యదర్శి రాబర్ట్ మక్ నమరా ఉత్తర్వులిచ్చారు. ప్రసిడెంట్ కెన్నెడీ పత్రికా సమావేశములో తమ ప్రభుత్వం క్యూబాపై విధించిన నౌకా నిర్బంధాన్ని ఎత్తివేస్తున్నదని తెలిపిన తర్వాతనే ఈ ఉత్తర్వు జారీ అయింది.

కల్యాణిపేట మండల కాంగ్రెసు ఉపాధ్యక్షురాలి మృతి

ఎల్లారెడ్డి, నవం 21

శ్రీమతి యస్. లక్ష్మీదేవి కల్యాణిపేట గ్రామంలో ఈనెల 12 వ తేదీ తెల్లవారుజామున 5గంటలకు స్వర్గస్థులయినారు. శ్రీమతి మృతికి కల్యాణిపేటమండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిద్దులరామకృష్ణ ఎల్లారెడ్డి చైర్మన్ శ్రీ మహ్మద్ మొహిసిన్ వింయల్ పి. శ్రీ పటేల్ రామారెడ్డి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యల్. శేఖరరెడ్డి, శ్రీ నారాయణరెడ్డి (సర్పంచ్ నాగారెడ్డిపేట), శ్రీ గౌతధర్మయ్య ముఖ్య కాంగ్రెస్ కార్యదర్శి, టి.సి.సి. కార్యదర్శి డి. వెంటయ్య, శ్రీ జగదీశ్వర్‌గారు (యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంటు) ఉపాధ్యక్షులు శ్రీ యస్. శివాగౌడు వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేశారు.

శ్రీమతి లక్ష్మీదేవిగారు 1947 వ సంవత్సరంలో రాజకీయ పోరాటంలో భర్తగారయిన శ్రీ యస్. లచ్చాగౌడ్ (కాలూరు కాంగ్రెసు అధ్యక్షులు)తో పాల్గొని అండదండగా నిలిచి అనేక కష్టనష్టములకు గురిఅయినారు. కాంగ్రెసులో క్రియాశీలి సభ్యులుగా ఉండి కల్యాణిపేట మండల కాంగ్రెసు ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న సికింద్రాబాదు నుండి బైలుదేరి ఆనకాపల్లికి వెళ్ళారు. అక్కడినుంచి తుని, కాకినాడ, తణుకు, గూడూరులలో పర్యటించి 25-11-62 న సా. 4-30 గంటలకు కాళహస్తికి చేరుకుంటారు.

నట్లు నివేదికను చదివి, పరిషత్తు అధ

[illegible] కోటి వద్ద
26-11-62 ఆదివారం
ఉ॥ 10-0 గం॥
పేలం అమ్మకం
పెద్ద మొత్తములో గల రంగు సూట్ పీస్ లు, దూతములు, కాకములు, తలుపులు, కిటికీలు, అలక్ దూములు, గర్డర్లు కలుపు కొలుకు తంగ్ షీట్లు, పాకాల్ కాళ్ళు, నిర్మాణపు సామగ్రి, కర్మీటర్ శాకారి, గ్లాస్ కేస్ మార్కీలు, పైపులు, గృహోపకరణ వస్తువులు.
24-11-62 శనివారం తనిఖీ.
కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 5111.

కాస్ఫో
లాజెంజెస్
దగ్గులను
నిలుపును


ఆయుర్వేదాశ్రమ్
ఫార్మసీ లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమ్మద్‌నగర్
AYD. 1313 TEL
మెసర్స్: దుర్గా డ్రగ్ స్టోర్స్
కాచిగూడ చౌరస్తా రోడ్, గాంధీనగర్, విజయవాడ— 2 కృష్ణా.

నేటి రాత్రి నేటి రాత్రి
విఠల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామ రాజు కథ
(తెలుగు)
విద్యాత్మ దర్శకుడు: సంగీతం:
బి. విఠల ఆచార్య రాజన్ & నాగేంద్ర.
నా॥ కాంతారావు, రాజబాబు, పొరకాళ్ రాజు, సత్యనారాయణ, రూపాదేవి, అంజలీదేవి, కృష్ణకుమారి, రాజశ్రీ, సుజాత, శాంతి, మీనాకుమారి.
అశోక్ మనోహర్
హైదరాబాద్. విజయవాడ.
ఆటలు: 2.45, 6.30 9.30
నేటి నుండి: శ్రీ రామ- వరంగల్.
పూర్ణ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
అలంకార్ చిత్రాల వారి:
ఏకైక వీరుడు (తెలుగు)
నా॥ అంజలీదేవి, నర్తకి ఎమ్. ఉ. రమేంద్రన్.
కైరెక్షన్: వేలాయుధన్ సంగీతం: కోదండపాణి.
కీగల్ రాహత్ అలంకార్
(కైరకాబాద్) (ముషీరాబాద్) (సికింద్రాబాద్)
ఆటలు:- 6.45, 10.30. ఆటలు: 6.30, 9.30.
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ప్రేక్షకులకోర్కెపై
రేపు సా॥ 2-30కు విడుదల
సాగర్- హైదరాబాద్
విజయవారి: దేవదాస్
కొత్త కాపీ (తెలుగు)
నా॥ నాగేశ్వరరావు, వాణిశ్రీ, కాంతారావు, నాగేశ్వరరావు, జమున, వేలాది.
ఆటలు: 2.30, 6.00, 9.30. —ఉదయ శ్రీ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోహెర్జ్)

నవంబర్ 23 శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీ మార్గము, 7-30 హిందూస్థానీ సంగీత కచేరి: 7-45 హైదరాబాద్ సత్యనారాయణ: సితార్ 8-00 ఆంధ్ర వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 కాంతా మంత్రోపన్యాసం, 9-00 ప్రసార సమాప్తి.

మధ్య 11-40 మధ్యమిక పాఠశాలకు, (విజయవాడ నుండి రిలే).

ఉక్కు ఫ్యాక్టరీల్లో రక్షణ ఉత్పత్తులు

టాంకుల పరికరాలు తయారు కానున్నవనీ రష్యన్‌లు మరింత శ్రద్ధగా తోడ్పడుతున్నారనీ, భారీ పరిశ్రమలమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21

మధ్యతరహా టాంకులకు అవసరమయ్యే ఆర్మర్ ప్లేట్లను ఉక్కు కర్మాగారాలలో 1964 లో కాకుండా యిప్పుడే తయారు చేసేందుకు అవాంతర స్థితిదృష్ట్యా కృషి సాగుతున్నదనీ ఉక్కు కర్మాగారాల్లోని కార్మికులు రక్షణావసర సామగ్రి నిర్మాణములో యెంతో సహకరిస్తున్నారనీ ఫిలాయ్‌లోని గవర్నమెంట్ ఉద్యోగులు ఈ కృషివల్ల మరింత శ్రద్ధగా పనిచేస్తున్నారనీ భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న తెలిపారు.

పెద్దితైర్ కర్మాగారాలు కూడా రక్షణావసరాల ఉత్పత్తుల్ని అందిస్తున్నాయనీ రూర్కెలా పెద్దితైర్ కర్మాగారం తక్కువే ఉత్పత్తి ప్రారంభించనున్నదనీకూడా అయనచెప్పారు. అన్నియంత్రపరికరాలతో కర్మాగారాలు పనియేటు వల్ల్ రంగాలు రెండింటా రాణించగల్గునని రేయాంని అత్యర్థించి అడిగినవి. అలాగే పెద్దితైర్ పరిశ్రమలు కూడా రక్షణ రంగ కర్తవ్యాలకై పూనుకుంటున్నాయి. ఈ పరిశ్రమ విస్తరణకు అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్థికశాఖ మంజూరు చేసిందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం తెల్లడించారు.

అవాంతర పరిస్థితి దృష్ట్యా రక్షణ శాఖ అవసరాలు తీర్చడానికి విదేశ ప్రత్యుత్పన్న శాఖా కేంద్ర కృషి ఎలా సాగుతున్నదీ నేడు పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీకి రెండవ అయావసరాల సమావేశాల్లో అయా శాఖల మంత్రులు వెల్లడించారు.

తులం బంగారం రు. 70

తనశాఖ సంవత్సరములో ప్రవేశిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఒక తెలుగులో బంగారం ధర కాగా తగ్గించివేయగలమనీ పసిడి 60-40 కోట్ల రిజర్వు గల రొంగ బంగారం వ్యాపారం ఇండియాలో నాగుతున్నందున దాన్ని పూర్తిగా నిరోధించాలంటే కాస్త కృతనిశ్చయుడవయ్యానని ప్రకటించారు. బంగారం ధర తులం 70 రూపాయలకు పడిపోవచ్చునని అయన పేర్కొన్నారు.

శకటాలు, దీపాల సమృద్ధి

రక్షణ శాఖకు అవసరమైనన్ని శకటాలు, దీపాల్ని తన శాఖ అందజేయగల పరిస్థితిలో ఉన్నదని రవాణాశాఖా మంత్రి శ్రీ జగజీవన్‌రాంకూడా తెలిపారు. అవసరమైన రోడ్లు, వంతెనలు నిర్మాణం కూడా చేపట్టబడుతుంటాయని కూడా తెలిపారు. ఇరిగేషన్ మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం అధికోత్పత్తి ఉద్యమం కృషి ని వివరిస్తూ గోదావరి కావేలు పర్యవరుగులోనే వారికి వడ్డీ లేకుండా ఋణాలిస్తామన్నారు.

వైద్య వ్యవహారాలు

వైద్య మంత్రిణి రాజకుమారి అమృతకౌర్ వర్తమాన పరిస్థితిలోను వస్తువులు, అగ్నిగుండ వైద్య యాంత్రికములు తయారు చేసే ప్రాథమిక పరిశ్రమలే కాకుండా వస్తువులు పరిశ్రమ చిత్రాలే కాకుండా పొందగలరని ఎం. ఏ. లు పొందగల్గేలా తర్ఫీదునిస్తామని అన్నారు అతనమైన మందులు వస్తువులు విషయములో గాని వాటి ధరల విషయంలో గాని యిప్పుడు ఆందోళన పరిస్థితి ఏ మాత్రం లేదని ఆమె తెలిపారు.

గోగిపేటలో జాతీయ రక్షణ సభ

(మా విలేఖరి)

గోగిపేట, నవంబర్ 21

నిన్న గోగిపేటలో స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయి జాతీయ రక్షణ దినవత్సరపు స్థానిక సంఘాయత్. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లింగారెడ్డి అధ్యక్షత వహించారు.

కార్మిక మంత్రి శ్రీ జి.వి. గురుమూర్తి ఈ సభలో ఉపన్యసించారు. నేటి తరుణములో ఉపాధ్యాయుల పాత్రగురించి. విద్యార్థులను జాతి పౌరులుగా చేయవలయునని. గాంధీగారు ఉపాధ్యాయులకు తగు పరిజ్ఞాన ఇచ్చేవారని, కులమత, జాతి, శీలభావములు లేకుండ దేశ రక్షణకు సిద్ధంకావలయునని అయన పేర్కొన్నారు. ఎవరి రంగంలో వారు ఉత్పత్తి పెంచవలయునని కూడా తెల్పారు. ప్రేయుతులు శకయ్య, ఎన్నాల్ సభలో ఉపన్యసించారు. కుమారులు కె.నరసింగమ్మ జాతకాయి తమ అంగారు కమ్మలను మంత్రిగారికి విరాళముగా ఇచ్చారు. శ్రీ కావుకావు ఉపాధ్యాయులు అంగారు ఉంగరం, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లింగారెడ్డి మూడు అంగారు ఉంగరాలు, హనుమాన్ సంఘం 101, గుడూస్తాన్ సంఘం 210, కడ వాయ్ సంఘం 51, కేవేక సహకార సంఘం 101, చిట్యాల నాగయ్య, అంగారు ఉంగరం మంత్రి గారి రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. శ్రీ దుర్గంటి రంగయ్య మంత్రికి స్థానిక సమస్యలు గురించి చెప్పారు. ఉరేగింపు కూడ పురవీధులలో తిర్గుతు సైనికులు రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. ప్రదర్శన అన్ని సంఘాలకు అవకాశమివ్వడం జరిగింది.

సిలోన్‌కు సైరో బియ్యం

కొలంబో, నవం 21

అత్యవసర నిధి పబ్లిక్ సిలోన్‌కు 55 వేల టన్నుల బియ్యాన్ని అమ్మి అ దేశంనుండి తేయాకును కొంటుంది నిన్న ఉభయ దేశాలమధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది.

ఉత్తర సరిహద్దు వివాదం

ఉభయసైన్యాలు సెప్టెంబరు 8 నాటిస్థితికి రావాలి

అప్పుడే సంప్రదింపులు సాధ్యమని ప్రధానినెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవం 21

చైనా పక్షమున్నా ఏకపక్షంగా అమలుపరచ దలుస్తున్న యుద్ధ విరమణ ప్రతిపాదనలగూర్చి భారతప్రభుత్వానికి ఇంకా పట్టి "అధికారద్రువీకరణ" అందలేదనినేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

చైనా పక్షమున్నా నుండి ఈ ప్రతిపాదనలపై అధికార సందేశం అందినతర్వాత భారత ప్రభుత్వం వానిని సవివరముగా పరిశీలింపగలదని అప్పటి వరకు భారతప్రభుత్వం ఈ యుద్ధవిరమణ ప్రతిపాదనలపై ఎట్టి అభిప్రాయాన్ని వెల్లడించదలవడం లేదని ప్రధాని స్పష్టంచేశారు.

"భారతప్రభుత్వం పోరాట విరమణపై మొదటినుండి ఉభయ దేశాల సైన్యాలు సెప్టెంబర్ 8వ తేదీ పూర్వం నున్నస్థానాలలో ఉన్నా యో అక్కడికి వెళ్లాలని కోరుతున్నది. అప్పుడే ఈ విచారణపై సంప్రదింపులు ప్రారంభించగలరాని నేనుకుంటిని." అని ప్రధాని తెలిపారు. భారతదేశం మిత్రరాజ్యాల నుండి సహాయాన్ని పొందుతూనే ఉండగలదని తన దేశ రక్షణ మరియు ఆర్థికశక్తిని పెంచుగలదని అన్నారు నేను. మనం ఇంకా క్షణికం వలుమారులు తెలిసినవిధంగా భారతదేశానికి రాజకీయపరంగా శాంతి సమస్యలులేవు. శాంతియుతంగా పరిష్కరించగల దేశాలతో స్నేహపూర్వకంగా మసగలుగుటయే ప్రయత్నిస్తున్నాం అని అన్నారు ప్రధాని.

మనపట్లపాకిస్థానీకవలయస్తూ ఈ వివక్షాకాలంలో అరుకుపడుతున్న మిత్రదేశాలకు ప్రధానినెహ్రూ మరొక మారు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ సీమ సైన్యాలు సమాధానమిస్తూ ప్రధానినెహ్రూ వరిహద్దునిజాదంపై తుంపలింపుల విషయంలో భారత ప్రభుత్వపై అరి అలంగానే ఉన్నదని ఉభయ దేశాల మధ్య వ్యాలు 1962 సెప్టెంబరు 8వ తేదీ నాటి స్థితిలో రావాలన్న మన వాదన అంగీకరించ అవసరాలని అప్పుడేసంప్రదింపులు పాకిస్థానానికి వీలవుతుందని చెప్పారు. సంప్రదింపులు విన్న స్థాయిలో ఉంటాయి. వీరిలో తొలి స్థాయి అవసరం సంప్రదింపుల ప్రారంభానికి వరిష్కరించడం ఎలా కల్పించాలన్న విషయమై అడుగవచ్చు అని వివరించారు.

కామన్వెల్తు స్కాలర్ షిప్పులపథకం రెండవ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, నవంబరు 21

కామన్వెల్తు దేశాల స్కాలర్ షిప్పు ఫెలోషిప్పుల పథకాన్ని గురించి ప్రచురితమైన రెండవ వార్షిక నివేదికను చూస్తే, కామన్వెల్తు దేశాల విద్యారంగంలో యీపథకం ఎంతగా పేరుతెచ్చిందీ అవగతమవుతుంది. కామన్వెల్తు విద్యా అనుసంధాన సంఘం తరఫున బ్రిటిష్ కామన్వెల్తు విశ్వవిద్యాలయాల అసోసియేషన్ లండన్‌లో యీనివేదిక తయారు చేసింది. 1961 ఏప్రిల్ 1నుంచి 1962 మార్చి 31వరకూ యీపథకం క్రింద పాల్గొంటున్న అభివృద్ధిని యీనివేదికలో వివరించడం జరిగింది. మొదటి వార్షిక నివేదిక 1961నవంబరు 14న ప్రచురించబడింది. 1959జూలైలో ఆక్స్‌ఫర్డులో జరిగిన మొదటి కామన్వెల్తు విద్యామహాసభలో యీపథకాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించినవి లగాయితూ, 1961మార్చి 31వరకూ జరిగిన పురోగతిని మొదటి వార్షిక నివేదికలో వివరించడం జరిగింది. ఆక్స్‌ఫర్డులో జరిగిన నిర్ణయాలను అమలు జరపడానికి కామన్వెల్తు దేశాలు తీసుకొన్న తర్వాతనే అయా దేశాలలో ఏర్పాటు చేయబడిన కామన్వెల్తు స్కాలర్ షిప్పులు, ఫెలోషిప్పుల సంఖ్యను అందులో పొందు పరచారు. యీపథకం వల్ల సాధించదగు విజయాలను కూడా అనివేదిక మూలించింది. రెండవ నివేదికముట్టే అడుకున్న లక్ష్యాలు త్వరలోనే పెరగకోవ అవకాశం కన్పిస్తున్నది. మొదటి సంవత్సరం అంతం నాటికి 250మంది పైచిలుకు విద్యార్థులకు యీపథకం క్రింద విద్యార్థి వేతనాలు మొదలైనవి లభించగలిగాయి. రెండవసంవత్సరంలో 724 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు సమకూరాయి. 18దేశాలలో విశ్వ విద్యాలయాలు లేనూ ఉన్నత విద్యా సంస్థలలోనూ, విద్యాభ్యాసం చేస్తున్న 46 కామన్వెల్తు దేశాలను, ఆరీస ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు యీస్కాలర్ షిప్పులు సంపాదించి పెట్టడం జరిగింది. మొత్తం ఇలా 1000 స్కాలర్ షిప్పులు, ఫెలోషిప్పులు యివ్వాలని ఆక్స్‌ఫర్డులో పెట్టుకున్న లక్ష్యం సాధించడంలో ఇంతవరకు గొప్ప పురోగతిని సాధించిందని చెప్పవచ్చును.

వివిధ దేశాలలో ఈపథకం పురోగతిని వివరించే భాగం ఒకటి అనేక అనుబంధాలు నివేదికలో ఉన్నాయి. స్కాలర్ షిప్పులిచ్చే సంస్థల చిరునామాలు విద్యార్థి వేతనాలలో వర్తించే మార్పులు, స్కాలర్లు ఏలోం జాబితా, ఇంకా అనేకవిషయాలు యీఅనుబంధాలలో ఇవ్వబడ్డాయి. స్కాలర్ షిప్పులిచ్చే దేశాల జాబితాలో కైరీయా కూడ క్రొత్తగా చేరింది. విద్యార్థి వేతనాలు, ఏలోషిప్పులు పొందిన సమయంలో విద్యార్థులలో సగానికి పైచిలుకు మంది 26సంవత్సర

దురాక్రమణ దారులను తరిమివేయడం తథ్యం

చైనా దురాక్రమణపై నేపాలీ దినపత్రిక ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 21

భారత దేశంపై సగ్న దురాక్రమణ జరిపినందుకు నేపాలి పత్రిక రైనిక్ నేపాల్ చైనాను తీవ్రంగా గర్హించింది.

యూనత్ ప్రపంచ ప్రజానీకం ఈ పోరాటంలో శాంతియుల్ని బలపరుస్తున్నారని ఆ పత్రిక ఉద్ఘాటించింది.

చైనా విశ్వాస ఘాతుక విధానానికి, ఇండియా శాంతియుత విధానానికగల వ్యత్యాసాన్ని వివరిస్తూ ఆ పత్రిక, చైనా దురాశయాలు పెటుకొని వస్యాన్నికి, నీతికి నీళ్ళు విడిచి సైనిక శక్తిని నమ్ముకున్నదని, కాగా భారత దేశం యీ సమస్యను రాయబారాల ద్వారా పరిష్కరించగోరుతున్నదనీ, చైనా మాత్రం దీనిని యుద్ధంతో తేల్చి వేయాలని చూస్తున్నదనీ వ్రాసింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లరు కైత్రియాత్రి చేసుకుంటూ, స్టాలిన్ గ్రాడ్ దాకా పరుపుతీసాడనీ కాని చిట్టచివరికతడు ప్రజల ధైర్య పరాక్రమాల ముందు సతిమతుడు కాక తప్పలేదనీ అంటూ ఆ దినపత్రిక, ఇదే విధంగా పరాక్రమవంతులైన భారతీయులు తమ పవిత్రభూమినుంచి దురాక్రమణ దారులను తరిమికొట్టి తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలరనీ, దురాక్రమణదారుకు పరాజయం తప్పనీ పేర్కొంటించింది.

చైనా ఏకాకి

ఇండియా పై దురాక్రమణ జరపడంలో చైనా ఉద్దేశాలను వివరిస్తూ ఆ పత్రిక ఇలా వ్రాసింది.- సామ్రాజ్యవాదిమాన్, అరవై కోట్లచైనీయుల జవాబు సమస్యకు పరిష్కరించ లేక ప్రపంచాన్ని జయించాలన్న పగటి కలలు కనడం ప్రారంభించాడు. చైనా టిబెట్టును స్వాహా చేసినప్పుడే, చైనా పర్వర దురాక్రమణ తత్వం బయలుపడింది. దాని నగ్న స్వరూపం ఇండియాపై ధండెత్తడంతో ఇప్పుడు కళ్ళకు కట్టినట్టు కనిపించింది.

అన్ని ఆసియా దేశాల సామరస్యతి ప్రపంచ ప్రజలలో అధిక సంఖ్యాకుల సానుభూతి, ఇండియాకు లభించిందనీ, కాని చైనా మాత్రం తూర్పు కూటమిలోని తమ మిత్ర దేశాలనుంచి కూడా వత్తాసు లభించడం లేదని ఆ పత్రిక పేర్కొన్నది.

నేపాల్ వ్యాయం శాంతి ఎవరి పక్షాన ఉండే నేపాలు వారిని బలపరచాలని కాటస్థ్యం అంటే వ్యాయాన్యాయాల మధ్య సంఘర్షణ జరుగుతున్నప్పుడు గోడమీద పిల్లి వాటంగా ఉండడం గాదని ఆ పత్రిక వ్రాసింది.

ఇండియా నేపాలుల గాఢ స్నేహం

ఆఫ్రికా, ఆసియా దేశాలతో సహా ప్రజాస్వామిక దేశాలనుంచి ఇండియాకు లభించిన సానుభూతి వత్తాసుల గురించివ్రాస్తూ విసూస్వతంత్ర సమాచార్ అనే మరో నేపాలి పత్రిక చైనాల ఇండియా మధ్య జరుగుతున్న యుద్ధంలో దోషి ఎవరో తేల్చి చెప్పటం కష్టంకాదనివ్రాసింది.

ఇండియా నేపాలుల మధ్య యుగయుగాలుగా స్నేహ సంబంధాలు వర్ధిల్లి ఉన్నాయనీ, ఇండియాయే నేపాలుకు గాఢ మిత్రునీ ఆ పత్రిక ఉద్ఘాటించింది.

—+—

మద్రాస్‌లో

మద్రాస్, నవంబరు 21

భారత రక్షణ నిబంధనల క్రింద మద్రాస్ రాష్ట్రంలో70మందికమ్యూనిస్టులు అరెస్టు చేయబడినారు. యీ కమ్యూనిస్టులలో ఎం.సి. ఉమానాథ్, కల్యాణ సుందరంఎం.ఎల్.ఎ ప్రముఖ కమ్యూనిస్టు వాయకుడు ఎమ్. ఆర్. వెంకటరామన్ కమ్యూనిస్టు దినపత్రిక జనశక్తి సంపాదకుడు కె ముత్తయ్య ఉన్నారు.

—+—

9 మంది మధురైలో అరెస్టు

మదురై, నవంబరు 21

మాజీ పార్లమెంటు సభ్యుడు టి.కె. తంగమణితో సహా తొమ్మిది మంది కమ్యూనిస్టులు ఇచ్చట అరెస్టు చేయబడినారు.

సహకార వినియోగస్టోర్సు

50 వేల జనాభానాకు పైజనాభాగల తావులందు యేర్పాటుచేయ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవం 21

ధరల నదుపులో నుంచు ఉద్దేశంతో 50వేలు అంతకుపై బడిన జనాభాగల పౌనులందును, అన్నినగరాల్లోను వి ని యోగ సహకార స్టోరులను నెలకొల్పుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

సహకార శాఖాధికారులో ఆర్థికమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి యీ విషయమై చర్చలు జరిపిన తర్వాత విలేకరులతో ముచ్చటిస్తూ వర్తమాన ఆర్థికసంవత్సరంలో యీ పథకం హైదరాబాద్, వరంగల్, విశాఖపట్టణం. మరోరెండు పౌనులందు అమలుజరుపబడుతుందని, వచ్చే సంవత్సరం మిగతా 14 పట్టణాలు పౌనులందు అమలులోకి తేబడుతుందని, పథకాన్ని సహకార సంఘాల సంయుక్తరిజిస్ట్రారు పర్యవేక్షిస్తారని తెలియజేశారు.

ప్రతిపౌనులోను, పట్టణంలోను ఒక కేంద్రస్టోరు: 250 మందిసభ్యులకు ఒకశాఖచొప్పున శాఖలను వెలకొల్పబడుతాయని, శాఖలుతరువాత అనుబంధస్టోరులుగా మార్చబడుతాయని మంత్రివర్యులు అన్నారు.

ఆహారధాన్యాలను, మందులను మామూలను వస్త్రాలను, పంచదారను యితర అత్యవసర వస్తువులను సహకారసొసైటీసభ్యులకు సరఫరాచేస్తాయి. వాటా ధనానికి కేంద్రం నుండి యీ సంవత్సరం రు. 25 లక్షలు వచ్చే సంవత్సరం రు. 75 లక్షలు మొత్తంపై ఒక కోటి లభించగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశించారు. ఇందు నిమిత్తం దేశమంతటికి కేంద్రం రు. 10 కోట్లను కేటాయించింది.

—+—

అహ్మదాబాద్‌లో

అహ్మదాబాద్, నవం 21

మనుభాయి పాల్కివాలాఎం ఎల్.ఎ. ధన్వంత్ ఓజా ప్రముఖరచయిత మరో ముగ్గురు కమ్యూనిస్టుల ఇచ్చట నేడు పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టు చేయబడిన మిగతావారు; అహ్మదాబాద్ జిల్లా కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి ఇబ్రుల్ రజాక్.మిల్ కంగార్ సంఘ కార్యదర్శులు హనుమాన్ హిందీ చిత్ర పరిశ్రమండలి అర్గనైజర్ బాబుపటేల్.

—+—

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, నవం 21

భారత రక్షణ నిబంధనల క్రింద 44 గురు కమ్యూనిస్టు నాయకుల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం శేటి ఉదయం అరెస్టు చేసింది. రాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్ష నాయకుడు జ్యోతి బాసు మరియు ముజఫర్ అలి మరో పన్నెండు మంది కలకత్తాలోను మిగతావారు జిల్లాలలోను అరెస్టు చేయబడినారు.

—+—

4 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

దర్శకుడు:

వి. మధుసూదనరావు

రమల్- హైదరాబాద్

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—తప్పకండి యారిజినల్.

ఖైదీల్లో పెల్లుబుకుతున్న దేశభక్తి

రక్షణనిధికి రాష్ట్రంలోని వివిధ జైళ్లనుండి సిబ్బందినుండి దాదాపు 5 వేలు వసూలు

హైదరాబాద్, నవంబర్ 21

ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జైళ్లు, వాటికి సంబంధించిన కార్యాలయాల సిబ్బందినుండి ఖైదీలనుండి దేశరక్షణ నిధికై యిప్పటికి దాదాపు 5 వేల రూపాయలు విరాళంగా లభించాయని తెలుస్తున్నది. పలువురు ఖైదీలు ఉచితంగా రక్తదానం చేయడానికి సంసిద్ధత తెలిపారు.

కైళ్ళఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయ సిబ్బందినుండి రు. 459.60 లు, హైదరాబాద్ కేంద్ర జైలునుండి రు. 120.96లు, రక్షణ నిధికి లభించాయి; కేంద్రజైలులోని 50 మంది ఖైదీలు ఉచితంగా రక్తదానానికి సంసిద్ధులైనారు. నికింద్రాబాద్ జిల్లా జైలునుండి రు. 248.51, హైదరాబాద్‌లోని జూనియర్ సర్టిఫైడ్ స్కూలు (బాలురకు) సిబ్బందినుండి రు. 159.28లు, ఆంధ్ర నిర్బంధిత బాలురనుండి రు. 86.50లు, నగరంలోని బాలుర ఆగ్జిలరీ హోంనుండి రు. 20లు నిధికి విరాళంగా ఇవ్వబడ్డాయి. బాలికల జూనియర్ సర్టిఫైడ్ స్కూలునుండి రు. 35 లు వచ్చాయి.

రాజమండ్రి సెంట్రల్ జైలునుండి రూ-289లు, ఖైదీలంతావారందరి బాలు ఉదయపూట గంజి తినకోడం మానుకొని దానికయ్యే ఖర్చు విరాళంగా ఇచ్చినందున రు. 1160లు, స్థానికంగా ఉన్న స్త్రీల సెంట్రల్ జైలునుండి రు. 41 నిధికి సమకూరాయి. విశాఖపట్నం కేంద్రజైలువారు రు 825, ఖైదీలు రు. 45, వరంగల్ కేంద్ర జైలువారు రు. 254, ఖైదీలు రు. 80, నిజామాబాద్ జిల్లా జైలునుండి రు. 144, మెదక్ జిల్లా జైలునుండి రూ. 82 18 మహబూబు నగర్ జిల్లా జైలు నుండి రూ. 81 లు, కరీంనగర్ జిల్లా జైలువారు రు 40, నల్లగొండజిల్లా జైలు నుండి రు. 55, నెల్లూరు స్పెషల్ సబ్ జైలునుండిరు 51, విశాఖపట్నం బోర్ స్టల్ స్కూలువారు రు 81, దానిలో నిర్బంధితులనుండి రు 12లు విరాళాలుగా లభించాయి.

హైదరాబాద్ అంబర్ పేటలోని ఆలయిడ్ ఫార్మిక్స్ లిమిటెడు సంస్థ రూ. 101 లభించింది.

పెదముప్పారం గ్రామస్తురాలు శ్రీమతి మాకసుధర్మాదేవి బంగారు గాజులిచ్చారు.

శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట పంచాయతిసమితి అధ్యక్షులు, సిబ్బంది సభ్యులు మొత్తం రూ. 1821 విరాళమిచ్చారు.

ఖమ్మం జిల్లా కల్లూరు గ్రామస్తుడు శ్రీ ఆకిన్నేని వీరయ్య రూ. 1000 రక్షణనిధికి యిచ్చారు.

జహీరాబాద్‌లో రు.2,601 నిధిసమర్పణ

జహీరాబాద్‌లో 17వ తేదీనజరిగిన ఒక బహిరంగసభలో శ్రీ బెజగం రాచయ్య రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ శాసుబ్రహ్మణ్యంరెడ్డికి జహీరాబాద్ వ్రజలతరపున రక్షణనిధికి గాను రూ. 2601ల చెక్కును సమర్పించారు. 8 బంగారు ఉంగరములు కూడ యివ్వబడినవి. జిల్లాపరిషత్తు అధ్యక్షులు యం. బాగారెడ్డి అధ్యక్షత వహించారు.

దుబ్బాక మహిళల వితరణ

దుబ్బాకలోని కారదామహిళా భాది గృహ పరిశ్రమల సహకార సంఘంవారు 10వ తేదీన జరిపినసభలో శ్రీమతి యం. విమలాదేవి (కార్యదర్శిని) రక్షణనిధికిగాను రూ.80నగరు 86 గ్రాముల బంగారం సేకరించి పంపారు.

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌నుండి యిప్పటికి 6 వేలు

సెంట్రల్ రైల్వేలోని సికింద్రాబాదు డివిజనుకు చెందిన సిబ్బంది తరపున రూ. 66,9 2-71 న. పైలు మొత్తం రక్షణ నిధికి విరాళమివ్వండి వరి. సికింద్రాబాదులోని సబ్ఏరియా హాస్టల్ లో వుంటున్న రైల్వే ఉద్యోగుల పిల్లలు హైస్కూళ్ళు కాలేజీలలో బూట్లకు పాలిష్‌చేసి సేకరించిన రూ. 98లను రక్షణనిధికి జమకట్టాడు.

ఆల్వాల్‌లోని కంట్రాక్టర్ శ్రీ వి. భీమారావుగారి కోడలు, కుమారె శ్రీమతి భారతి మధుసూదనరావు, కుమారి వి. సుంగ యీనెల 18 న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని ఆయన నివాసంలో కలుసుకొని రక్షణ నిధికి విరాళంగా తమ బంగారు వెల్లెన్‌లను ఆయనకు సమర్పించారు. నిజాం కాలేజీ అధ్యాపకులు రక్షణనిధికి రూ. 750 లు విరాళమిచ్చారు.

వనిశామహావిద్యాలయఅధ్యాపకులు తదితర సిబ్బంది సభ్యులు రక్షణ నిధికి ఒకరోజు జీతం రూ. 114-63 న.పైలు విరాళమిచ్చారు. యుద్ధం ముగియువరకు ప్రతినెలా ఒకరోజు వేతనమును నిధికి జమకట్టనిశ్చయించారు. విద్యాలయములోని ఆకసమిక్షు లెక్చరర్ శ్రీమతి పి. నీరదరెడ్డి తమ బంగారు బంగారాన్ని రక్షణనిధికి విరాళముగా యిచ్చారు. పెద్దవంగర గ్రామస్తుడు రక్షణ నిధికి విరాళముగా యిచ్చిన 2 వజ్రములను వేలం వేయగా అవి రూ.118లకు అమ్ముడుపోయినవి. రామవరంకు చెందిన ఒక మహిళ తన వద్దవున్న బంగారుగాజును రక్షణనిధికి విరాళముగా యిచ్చింది. వరంగల్ నగరంలోను జనగామ పట్టణంలోను తదితర పంచాయతీ సమితులలోను అధికారులు, అనధికారులలో యాడిన పౌర రక్షణ కమిటీలు యేర్పాటు చేయబడ్డాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలో

మహబూబ్‌నగర్‌లోని పోస్టాఫీసులో పనిచేయు నాల్గవ తరగతి ఉద్యోగులు రక్షణ నిధికి రూ. 50 లు జమకట్టారు. కొల్లాపూర్‌లో వైద్యాధికారి క్రమణ చర్యలను ఖండించుటకై శ్రీ సుబ్రహ్మణ్యం వాయకుడు ఎం.ఎల్.సి. అధ్యక్షతన యీనెల 19 న జరిగిన సభలో కొల్లాపూర్ సమితి అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి, హెడ్మాస్టర్ (శ్రీ) కృష్ణారావు, మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ సత్యకుమార్ కుమార్ ప్రభృతులు ప్రసంగించిన మీదట స్థానిక విద్యార్థులు తదితరులు రక్షణ నిధికి రూ. 680 లు విరాళమిచ్చారు. స్థానిక పంచాయతీ సమితి అధ్యక్షులు ప్రతినెలా తనకుముట్టే గౌరవభృతిని రక్షణనిధికి విరాళమిస్తామని వాగ్దానం చేశారు. సమితి సిబ్బంది సభ్యులు ఒక రోజు జీతమును రక్షణనిధికి జమకట్టారు. కొల్లాపూర్ పౌరులు తరపున రూ. 6920 లు మొత్తం రక్షణనిధికి సమర్పించబడినవి. వాటి వివరాలు సభలో ప్రకటించబడ్డాయి. సభకుముందు పెద్ద ఊరేగింపు జరుపబడినది.

జహీరాబాద్‌లో

జహీరాబాదు వాయీ ప్రాన్హ్మాడులు రక్షణ నిధికి రూ. 51లు విరాళమిచ్చారు. స్థానిక హామాలీలు, దుకాణాల సిబ్బంది బండ్లవాండ్లు శక్తికొలది రక్షణ నిధికి విరాళాలు యిచ్చారు.

కొడకండ్ల సమితి ప్రాంతంలో నిధి సేకరణ సన్నాహాలు

కొడకండ్ల సమితి సభ్యులుగా గత గురువారంనాడు సమావేశమై సమితి ప్రాంతంలో రక్షణనిధికి విరాళాలు సేకరించే అంశంపై చర్చలుజరిపారు. సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. యతిరాజారావు అధ్యక్షత వహించారు. సమితి గ్రామాలలో మనిషికి రూపాయి చొప్పున రక్షణ నిధికి రూ. 98,949లు విరాళం సేకరించాలన్న తీర్మానాన్ని శ్రీ యతి రాజారావు సమావేశంలో ప్రతిపాదించారు. రామవరానికి చెందిన 92 యేండ్ల వృద్ధురాలు తనవద్దవున్న ఒకే ఒక బంగారు గాజును రక్షణ నిధికి సమర్పించింది. గ్రామంలో ఆమె రూ. 610లు, 1.10 తులాలబంగారం రక్షణ నిధికి సేకరించింది 11 గ్రామాలలో రూ. 2108-30 న. పైసలు విరాళం నిధికి సమర్పించబడినది. పంచాయతీ సమితి సిబ్బంది తమ ఆక్టోబరు జీతంలో 10 శాతం రూ. 892.90లు రక్షణ నిధికి జమకట్టారని సమితి వి. డి. ఓ. సమావేశంలో ప్రకటించారు. బ్లాక్‌లోని టీచర్లు తమ ఒకరోజు జీతము రూ. 248.52 లు రక్షణ నిధికి విరాళమిచ్చారని ఆయన చెప్పారు. సమితిలోని 31 మంది సభ్యులు యుద్ధము ముగిసేవరకు తమ సిటింగ్ అలవెన్సు మొత్తాలను రక్షణ నిధికి విరాళంగా యిస్తామని వాగ్దానం చేశారు. శ్రీ ఎన్. యతిరాజారావు అధ్యక్షతనజరిగిన బహిరంగసభలో రక్షణనిధికిరూ.884లు విరాళాలు వసూలయ్యాయి.

వేములపల్లి గ్రామంలో

నల్లగొండజిల్లా వేముల పల్లిలోని జిల్లా పరిషత్తు సెకండరీ స్కూలు సిబ్బంది (టీచర్లుతోసహా) గత నెలలో ఒక రోజు జీతము రూ. 55లు రక్షణ నిధికి విరాళం యిచ్చారు. యుద్ధం ముగిసేవరకు ప్రతినెలా యిదేవిధంగా విరాళం యివ్వనిశ్చయించారు. స్కూలు విద్యార్థులు రక్షణ నిధికి రూ. 116 లు విరాళం వసూలుచేసి కృషిచేస్తున్నారు. యిదే విధంగా ప్రతినెలా కొంతమొత్తమునునిధికిజమకట్టుటకువారుతీర్మానంతీసుకొన్నారు.

సర్వవిధాలా యు. ఎస్. ఇండియాకు తోడ్పడుతుంది

వాషింగ్టన్ నవం 21

భారతదేశ ఉత్తర సరిహద్దు పోరాటపరిస్థితిక్లిష్టమవుతూ చైనా సైనికదళాలు ముందుకు చొచ్చుకొని వస్తున్నందున భారత సైనిక సామగ్రి అవసరాల పూర్తిగా తీర్చు యత్నపైచెడు స్టేట్సు పాయశక్తులా కృషిచేయగలదని యు.ఎస్. స్టేట్ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

భారతభూభాగంపై చైనా దురాక్రమణ విస్తరించు పడటాన్ని మేము తీవ్రమైన విషయంగా భావిస్తున్నాం భారత ప్రభుత్వ అవసరాలకనుగుణమే పరిశీలించి అవసర సామగ్రిని పంపగలం అని ఈతను వివరించారు. రవాణా విమానాలను పర్వత ప్రాంతాలలో పోరాటానికి అవసరమయిన ఆయుధ సామగ్రిని భారత దేశం సరఫరా చేయుమని కోరిందని రవాణా విమానాలతోపాటు వానిని నడిపేందుకు వైమానిక సిబ్బందిని గూడా భారతదేశం కోరినదీ లేనిదీ తమకు తెలియదని వీరన్నారు. టాంకులను భారతదేశం సరఫరా చేయుమని కోరిందా అని ప్రశ్నించగా ఆ విషయము తాము ఎరుగమన్నారు.

—+—

సికింద్రాబాద్ క్లబ్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, నవం 21

సికింద్రాబాద్ క్లబ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ. ఎన్. టి. యు. సి) కు యిటీవల జరిగిన యెన్నికలలో సంఘ మూడవ అధ్యక్షులుగా శ్రీ టి. సంజీవరెడ్డి ఎం ఎల్ ఎ యెన్నికైనారు. ఈ క్రింది వారు కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ దశరథ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులు శ్రీ టి. శ్రీనివాసరావు, శ్రీ యం. గోవింద స్వామి, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ చంద్రయ్య, కోశాధికారి శ్రీ హనుమంతరావు, సభ్యులు: శ్రీయుతులు ఆనంద్, సుందర్, కృష్ణ, ఆర్. బి. నరసింహం, దామోదరం, ఎస్. బి. సత్యబాలాయణ.——

జవానులకు కానుకలు

హైదరాబాద్, నవంబర్ 21

యుద్ధరంగంలోఉన్న జవానులకు నిర్దేశించబడిన కానుకల పార్సిళ్లను సికింద్రాబాదులోని సికింద్రాబాదు స్టేషన్ సైనిక హెడ్‌క్వార్టర్సులో స్వీకరిస్తారు. ఐతే చెడిపోయే ఆహార పదార్థాలను మాత్రము స్వీకరించరు. అమలులోఉన్న అకౌంటింగ్ విధానం ప్రకారం అన్ని దళములోనూ స్వీకరించబడిన వస్త్రాలు చెడిపోని ఆహార పదార్థాలు, వగైరాలను లెక్కగట్టడం జరుగుతుంది.

రాజారావు సమావేశంలో ప్రతిపాదించారు. రామవరానికి చెందిన 92 యేండ్ల వృద్ధురాలు తనవద్దవున్న ఒకే ఒక బంగారు గాజును రక్షణ నిధికి సమర్పించింది. గ్రామంలో ఆమె రూ. 610లు, 1.10 తులాలబంగారం రక్షణ నిధికి సేకరించింది 11 గ్రామాలలో రూ. 2108-30 న. పైసలు విరాళం నిధికి సమర్పించబడినది. పంచాయతీ సమితి సిబ్బంది తమ ఆక్టోబరు జీతంలో 10 శాతం రూ. 892.90లు రక్షణ నిధికి జమకట్టారని సమితి వి. డి. ఓ. సమావేశంలో ప్రకటించారు. బ్లాక్‌లోని టీచర్లు తమ ఒకరోజు జీతము రూ. 248.52 లు రక్షణ నిధికి విరాళమిచ్చారని ఆయన చెప్పారు. సమితిలోని 31 మంది సభ్యులు యుద్ధము ముగిసేవరకు తమ సిటింగ్ అలవెన్సు మొత్తాలను రక్షణ నిధికి విరాళంగా యిస్తామని వాగ్దానం చేశారు. శ్రీ ఎన్. యతిరాజారావు అధ్యక్షతనజరిగిన బహిరంగసభలో రక్షణనిధికిరూ.884లు విరాళాలు వసూలయ్యాయి.

వేములపల్లి గ్రామంలో

నల్లగొండజిల్లా వేముల పల్లిలోని జిల్లా పరిషత్తు సెకండరీ స్కూలు సిబ్బంది (టీచర్లుతోసహా) గత నెలలో ఒక రోజు జీతము రూ. 55లు రక్షణ నిధికి విరాళం యిచ్చారు. యుద్ధం ముగిసేవరకు ప్రతినెలా యిదేవిధంగా విరాళం యివ్వనిశ్చయించారు. స్కూలు విద్యార్థులు రక్షణ నిధికి రూ. 116 లు విరాళం వసూలుచేసి కృషిచేస్తున్నారు. యిదే విధంగా ప్రతినెలా కొంతమొత్తమునునిధికిజమకట్టుటకువారుతీర్మానంతీసుకొన్నారు.

కారుప్రమాదాల్లో యిద్దరి మృతి

నిజామాబాద్‌లో

నిజామాబాద్, నవం 21

నిజామాబాద్ సమీపమున ఉన్న బొరిగాంవద్ద ఒక వాహక కారుప్రమాదానికి గురై శ్రీవనాయాలంలో ఆసుపత్రిలో మరణించినది.

నిజామాబాద్ బూరుగ్‌గల్లిలో 6 సంవత్సరముల ముసలిఆడమనిషి జీపు కారుక్రిందికి వచ్చి మరణించినది. పోలీసులు పంచాయతీ జరుపుచున్నారు.

కామారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల సంరంభం

(మా ప్రత్యేక విలేఖరి)

కామారెడ్డి, నవం 21

కామారెడ్డి పట్టణములో మున్సిపల్ ఎన్నికల సంరంభం తీవ్రరూపమదాల్చినది. గత జనరల్ ఎన్నికలలో పోటీపడిన పార్టీలు ప్రస్తుతము రంగములో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఎన్నికలలో మూడుగ్రూపులు తమ అభ్యర్థులను గెలిపించుటకు తీరుగా ప్రచారము చేస్తుఉన్నాయి. ఈ ఎన్నికలలో 14 సీట్లకు 40 మంది అభ్యర్థులు నిలబడినారు. వార్డు నంబరు రెండు నుండి ఇద్దరు సైకిల్ గ్రూపుకు చెందిన అభ్యర్థులు పక్షగ్రీవముగా నెగ్గినారు. స్థానిక యం.యల్.ఏ. శ్రీ వెంకటరామ్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రయ్య, శ్రీ వారాయణరెడ్డి (కాలూకాకాంగ్రెస్ కార్యదర్శి) మాజీ వైస్ చైర్మన్, శ్రీ రాజారెడ్డి మాజీ యంయల్.ఏ. శ్రీ పట్టల్ రెడ్డి సహకారసంఘ అధ్యక్షుడు శ్రీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యములో గుర్తింపుపొందిన 11 మందితో ఒక గ్రూపు ఎన్నికలలో దిగినది. సమితిఅధ్యక్షులు శ్రీ రాజిరెడ్డి మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ దేవిచంద్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గోపాల్ రావు ఆధ్వర్యములో సైకిల్ గుర్తుతో 13మంది ఒక గ్రూపు నిలబడినది. వెనకబడ్డ సంఘాల న్యాయకుడు శ్రీ నారాయణ్ పు వకీలు, డా॥ నర్సారెడ్డు [illegible] శాసు గుర్తు పెట్టుకొని [illegible] 9మంది అభ్యర్థులను పోటీ పెట్టారు. ఈమూడు గ్రూపులకు ఎలాంటిసంబంధములేకుండ 4గురు స్వతంత్రులుకూడ ఉన్నారు. ప్రతి గ్రూపు తాము అత్యధికసీట్లు గెలువగలమని ప్రచారము చేస్తుఉన్నవి. కాని సైకిల్, గుర్తింపు అభ్యర్థులలో తీవ్ర పోటీ ఉన్నదని చెప్పుకొనుచున్నారు.

వారునంబరు 1నుంచి శ్రీ మహమ్మద్ మాసుం (జానిమియ్య) శ్రీ దేవుచందు (సైకిల్) శ్రీ అబ్దుల్ రహిమాన్, శ్రీ నివాస్ రావు, శ్రీ ముప్పు రపు వెంకయ్య. వార్డునంబరు 3 నుంచి శ్రీ మల్లన్నగారి బుచ్చన్న (గుర్తు) శ్రీ మాలిపోచయ్య (సై) జల్లారాజయ్య (తాసు) రిజర్వు శ్రీ అన్నపల్లి రాజయ్య (గుర్తు) మొరిశెట్టి భాగయ్య(ట్రాసు) వార్డునంబరు4నుంచి శ్రీ ఆకుల వెంకయ్య(గుర్తు) శ్రీ దాసు నర్సాగౌడు. వార్డు నంబరు 5 నుంచి శ్రీ వడ్ల లక్ష్మయ్య (గుర్తు) శ్రీ డి. నాగయ్య (సైకిల్) శ్రీ కొమిలకెట్టి బాలయ్య (ట్రాసు) వార్డు నంబరు 6 నుంచి శ్రీ వి. రతన్‌లాల్ (గుర్తు) శ్రీ మంచంమల్లయ్య (తాసు) వార్డు నంబరు 7నుంచి శ్రీ ముద్ది బుచ్చయ్య (గుర్తు) శ్రీ రాజలింగం చేపూర్ (సైకిల్) శ్రీ చిన్నబాలయ్య(తాసు) వార్డునంబరు8నుంచి శ్రీ కల్వకుంట్ల చంద్రయ్య (గుర్తు) శ్రీ గన్నారం నర్సాగౌడు (సైకిల్) శ్రీ బట్టు బుచ్చయ్య (ట్రాసు) వార్డునంబరు9లో శ్రీ వి. బాలయ్య (గుర్తు) శ్రీ పమ్ము మురారాజేశ్వరు(సైకిల్) శ్రీ జనగాం నర్సింలు (తాసు) వార్డునంబరు10లో ఆర్. బుచ్చయ్య (సైకిల్) శ్రీ యస్. రాజగౌడు (సైకిల్) శ్రీ లక్ష్మయ్య మాస్టర్ (ట్రాసు) వార్డు నంబరు 11 నుంచి శ్రీ మహమ్మదసర్ వరు(సింహం) శ్రీ కర్కుమల్లయ్య (ట్రాసు) వార్డు నంబరు 12 నుంచి శ్రీ. గంగాగౌడు సింహం శ్రీ ఆర్. కాదల్ చంద్ సైకిల్) వార్డునంబరు 13 నుంచి శ్రీ డి. విశ్వనాథం (సింహం) శ్రీ ఎ. రాజగౌడు (సైకిల్) డిసెంబరు 4వ తేది పోలింగు జరుగును. వారునంబరు 1,6,10,12లలో గ పోటీలున్నదని తెలుసోంది.

రేపే సా॥ 2-30కు విడుదల



సంగీతం: విశ్వనాథన్ & రామమూర్తి

తా: * రమణమూర్తి * లేంగి, * రమణారెడ్డి, * రాజశ్రీ, * గిరిజ

దీపక్ మహల్ (హైదరాబాద్) రాజేశ్వర్ (సికింద్రాబాద్)

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీ నివాస్-వరంగల్

—నవయుగ విడుదల

రేపే సాయంత్రం 3-30 గంటలకు విడుదల

మహోజ్వల పౌరాణిక చిత్రం

ధీరూభాయ్ దేశాయ్ సమర్పించు:

కైలాసపతి

దర్శకత్వం: ధీరూభాయ్ దేశాయ్

సంగీతం: అవినాష్ వ్యాస్

తా॥ సుమిత్ర, మహేష్ దేశాయ్, జీవన్, నిరంజన్ శర్మ, నిటిన్ కుమార్.

దిల్ షాద్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-30, 9-30.

—నూతన పిక్చర్స్ విడుదల

అక్రమంగా మనదేశంలో ప్రవేశించిన పాకిస్తానీయులు

ఈసంవత్సరం మొదటి 8 నెలల్లో 10 వేల మంది తిరిగివెళ్ళారని శ్రీ దాతార్ వెల్లడి

న్యూఢిల్లీ, నవం 21

అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లలోకి అక్రమంగా ప్రవేశించినట్టి 10 వేలమంది పాకిస్తానీయులుదేశంవిడిచిపోవాలని నోటీసులందియో, తమంతకుతామో 1962లో పాకిస్తాన్‌కు వెళ్ళిపోయారు.

ఈ సమాచారాన్ని దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ బి.యన్.దాతార్ నేడు లోకసభలో అందజేస్తూ ప్రస్తుత ఆర్థికపరిస్థితివల్ల ప్రత్యేక పరిస్థితి యేర్పడిందని, అస్సాం ప్రభుత్వము అవసరమైన చర్యలు తీసుకోగలదని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంతో సంబంధం కలిగియుందని తెల్పారు.

"అక్రమంగా మన దేశంలో ప్రవేశించిన వారినందరిని పాధ్యమైనంత వరకు త్రిప్పి పంపాలనేదే ప్రభుత్వ తలంపు. స్థానిక ప్రజలకు భయాందోళన కలిగించకుండా ప్రభుత్వం యీ పనిని దశలవారీ విధానంపై చేయుచున్నది" అని మంత్రి తెల్పారు.

ప్రయాణ పత్రాలులేకుండా రోజూ 1000 మంది పాకిస్తానీయులు భారత దేశంలోకి ప్రవేశిస్తుంటారని పర్వత వాయకుల శాన్పరెన్సు చర్యాసమితి కార్యదర్శి తెలిపినట్లు పత్రికల్లో ప్రచురితమైన వార్తను శ్రీ దాతార్ ఖండిస్తూ 1958 జనవరి నుండి సెప్టెంబర్ వరకు అస్సాం- తూర్పుపాకిస్తాన్ సరిహద్దులపై 972 గురు పాకిస్తానీయులు మాత్రమే దాటారని తెలిపారు.

సరిహద్దులపై తీవ్ర పరిస్థితి యున్నందున అస్సాం రాష్ట్రపాలనను కేంద్రం చేపట్టాలనిచేసినసూచనను అంగీకరించలేదని మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈ సంవత్సరము అస్సాం నుండి 8600మంది, త్రిపురనుండి వేయిమంది, పశ్చిమ బెంగాల్ నుండి 776 గురు పాకిస్తానీయులు వెళ్ళిపోయారని, మొన్నటి జనాభా లెక్కల ప్రకారం త్రిపురలో 67.97 శాతం ముస్లిములు న్నట్లు తేలిందనిశ్రీదాతార్ తెల్పారు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

| | | |
|---